ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ

వారు:
శ్రీ.పి. కోటేశ్వరరావు, ఐ.ఎ.యస్.,
కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్
కర్నూలు జిల్లా

వారికి:
శ్రీయుత కమీషనర్,
సమాచార మరియు పౌర సంబంధాల కార్యాలయము,
విజయవాడ.

లే.నం.ఎ/34/యస్.ఆర్.డి/2022, తేది: 19-10-2022.

ఆర్యా !

విషయము:- విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ - కర్నూలు జిల్లా - వివిధ శాఖలలో గుర్తించిన విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు ఖాళీలు భర్తి గురించి - పత్రిక ద్వారా ప్రచురణ - గురించి.

సూచిక :- 1. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 10, స్త్రీ అభివృద్ధి, శిశు సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ (పిఆర్ఒజి-II) శాఖ, తేది: 22.06.2022.
2. వివిధ శాఖల అధికారుల ఉద్యోగాల భర్తీ కొరకు అనుమతి లేఖలు.

-))0((-

పై విషయానుసారము తెలియపరుచునదేమనగా సూచిక 1 మరియు 2ను అనుసరించి కర్నూలు జిల్లాలోని వివిధ శాఖల యందు ఖాళీగా వున్న విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ కొరకు ఇందు వెంట జత పరచిన పత్రికా ప్రకటనను ప్రముఖ తెలుగు దిన పత్రికల ద్వారా ప్రచురణ చేయవలసినదిగా కోరడమైనది.

ఇట్లు,
భవదీయుడు,

జిల్లా కలెక్టర్/చైర్మెన్
కర్నూలు.

జతపరిచినది: పత్రికా ప్రకటన.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## విభిన్న ప్రతిభావంతుల(వికలాంగుల) బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రకటన

## నోటిఫికేషన్ నెం.ఎ/34/యస్.ఆర్.డి./2022

వివిధ శాఖలలోని విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల) బ్యాక్‌లాగ్ ఉద్యోగ నియామకం గురించి కర్నూలు జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్ధుల నుండి ఈ క్రింది తెలిపిన వివిధ కేటగిరీలకు రిజర్వు చేయబడిన బ్యాక్‌లాగ్ పోస్టులకై ఆఫ్‌లైన్ ద్వారా ధరఖాస్తులు ప్రత్యక్షంగా అహ్వానించడమైనది. ధరఖాస్తులు స్వీకరించు తేది: 23/10/22 నుండి 15 పనిదినాలు అనగా చివరి తేది: 10/11/22 సాయంత్రం 5.00 గంటలలోపు(కార్యాలయపు పని దినములలో) సహాయ సంచాలకులు,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలునకు సమర్పించవలెయును.

**డి.యస్.సి.పరిధిలోని ఉద్యోగాల సంఖ్య: (03) వాటికి అవసరమైన విద్యార్హతలు**

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | అంధులు | బధిరులు | శారీరక (చలన) వికలాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం, నిర్ధిట అభ్యాసం వైకల్యం, మానసిక ఆనారోగ్యం, బహుళ వైకల్యము గల చెవిటి - అంధులతో | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 01 | ప్రిన్సిపాల్, కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు. (అంధులు) | జూనియర్ స్టెనో (ఇంగ్లీష్) | (1) గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయము నుండి ఎదైనా డీగ్రీ (గ్రాడ్యూయోషన్) ఉత్తీర్ణత మరియు టైపు రైటింగ్ ఇంగ్లీష్ మరియు తెలుగు నందు హైయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణత (2) షార్ట్‌హ్యాండు ఇంగ్లీష్ లోయర్ గ్రేడ్ నందు ఉత్తీర్ణత | 1- స్త్రీ | - | - | - | 01 |
| 02 | (1) సూపరిన్‌టెండెంట్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ సర్కిల్, కర్నూలు (అంధులు) (2) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, కర్నూలు (అంధులు) | టైపిస్టు | గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయమునుండి ఏదైనా డిగ్రీ (గ్రాడ్యుయోషన్) ఉత్తీర్ణత మరియు టైపు రైటింగ్ ఇంగ్లీష్ మరియు తెలుగు నందు లోయర్ మరియు హైయ్యర్ గ్రేడ్.(ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ బోర్డు మరియు శిక్షణవారిచే జారీ చేయబడిన) | 2- జనరల్ | - | - | - | 02 |
| | | | మొత్తము | 03 | 00 | 00 | 00 | 03 |

## డి.యస్.సి. పరిధిలోకి రాని ఉద్యోగాల సంఖ్య: (04) వాటికి అవసరమైన విద్యార్హతలు

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | అంధులు | మూగ, చెవిటి వారు | శారీరక (చలన) వికలాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం, నిర్దిట అభ్యాసం వైకల్యం, మానసిక ఆనారోగ్యం, బహుళ వైకల్యము గల చెవిటి - అంధులతో | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 01 | జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయము, కర్నూలు (బధిరులు) | ల్యాబ్ టెక్నిషియన్-గ్రేడ్-2 | **1)** One Year Lab-Technician Course after Intermediate **(OR)**<br>**2)** Two (2) Years Diploma in Medical Lab Technology Course after SSC **(OR)**<br>**3)** B.Sc with Medical Lab Technology as one of the Optional subject **(OR),**<br>**4)** B.Sc with BZC in 1st class/ B.Sc (Life Science) in 1st Class with PG **(OR)** Diploma in Medical Lab Technology issued by NIMS, Hyderabad/SVIMS, Tirupati **(OR)**<br>**5)** P.G Diploma in Clinical Biochemistry Course of the University recognized by the UGC as per G.O.Ms. No. 33 HM&FW(E2), Dept, Dt: 17.01.2000. **(OR),**<br>**6)** Diploma in Transfusion Medicine Technology Training Course issued by the NIMS, Hyderabad, since the said course recognized by the Govt. of AP vide G.O.Ms. No. 256, HM&F (E2), Dt: 07.03.1998 **(OR)**<br>**7)** Intermediate vocational course in MLT with one year Clinical Training / apprenticeship training<br>**(AND)**<br>**8)** All the above courses must be registered in AP Paramedical Board (as on the Date of Notification) | - | 1- జనరల్ | - | - | 01 |

| క్రమ సంఖ్య | డిపార్టుమెంట్ పేరు | పోస్టుల వివరములు | విద్యార్హత | కేటగిరి | | | | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | అంధులు | మూగ, చెవిటి వారు | శారీరక (చలన) వికలాంగులు | యం.డి. (ఆటిజం, మేధోవైకల్యం, నిర్దిట అభాయసం వైకల్యం, మానసిక ఆనారోగ్యం, బహుళ వైకల్యము గల చెవిటి – అంధులతో | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 02 | ప్రిన్సిపాల్, కర్నూలు మెడికల్‌కాలేజి, కర్నూలు. (శారీరక వికలాంగులు) | కార్యాలయపు సబార్డినేట్/ అటెండర్ | 7వ తరగతి ఉత్తీర్ణత. | - | - | 1- జనరల్ | - | 01 |
| 03 | ప్రిన్సిపాల్, కర్నూలు మెడికల్‌కాలేజి, కర్నూలు. (బధిరులు) | ల్యాబ్ అటెండెంట్ | (1) యస్.యస్.సి. (10వ తరగతి) ఉతీర్ణత/ తత్సమానమైన ఉతీర్ణత. (2) ల్యాబ్ అటెండెంట్ కోర్సు నందు ఉతీర్ణత లేదా ఇంటర్‌మీడియట్ (ల్యాబ్ అటెండెంట్ ఒకేషనల్ కోర్సు) ఉతీర్ణత ఇంటర్ మీడియట్ బోర్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నిర్వహించబడిన లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన విద్యా సంస్థల నుండి ఉతీర్ణత పొంది వుండాలి. | - | 1- జనరల్ | - | - | 01 |
| 04 | కమీషనర్, ఆదోని మున్సిపాలిటి, (అంధులు) | పి. హెచ్ వర్కర్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 1- జనరల్ | - | - | - | 01 |
| | | | **మొత్తము** | **01** | **02** | **01** | **00** | **04** |

**ఆఫ్‌లైన్ నిర్ణీత ధరఖాస్తు, అర్హతలు, నియమ నిబంధనలు మరియు ఇతర వివరములు** www.kurnool.ap.gov.in నందు **వుంచబడినది. మరింత సమచారము కొరకు** సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృధ్ధుల సంక్షేమశాఖ, కలెక్టరు కాంప్లెక్స్, కర్నూలు వారి కార్యాలయపు దూరవాణి నెంబరు 08518-277864 మరియు సెల్: 9393712179ను సంప్రదించగలరు.

**జిల్లా కలెక్టరు,**
**కర్నూలు**

# బ్యాక్‌లాగ్ ధరఖాస్తుకు నియమావళి

- వయస్సు 01.07.2022 నాటికి 18 సంవత్సరాలు పైబడి 52 సంవత్సరాలలోపు వున్న వారు మాత్రమే అర్హులు.

- **వికలత్వము:** ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్.నెం.31 స్త్రీ మరియు శిశు వికలాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ తేది:01.12.2009ని అనుసరించి, సదరం ధృవీకరణ పత్రం మెడికల్ బోర్డుచే ధృవీకరించబడిన అంధులు మరియు శారీరక వికలాంగులకు 40% మరియు ఆపైన వికలత్వము కలిగిన అభ్యర్థులు, బధిరుల క్యాటగిరికి సంబంధించిన వారికి 55% మరియు ఆ పైన వికలత్వము వున్న బధిరులు మాత్రమే అర్హులు (RPwD Act. 2016).

- **ఎంపిక ప్రక్రియ :** పై తెలుపబడిన **డి.యస్.సి.పరిధిలోని** ఉద్యోగాలకు ప్రభుత్వ ఉత్తర్వుల జి.ఒ.యం.యస్. నెం. 74 సాధారణ పరిపాలన (సర్వీసెస్-ఎ) డిపార్టుమెంటు తేది: 14.07.2007 ప్రకారమ సదరు ఉద్యోగానికి నిర్ధేశించబడిన విద్యార్హతల నందు అత్యధిక మార్కుల శాతము పొందిన వారిని ఎంపిక చేయడం జరుగుతుంది.

- పై తెలుపబడిన **డి.యస్.సి.పరిధిలోనికి రాని** ఉద్యోగాలకు ఈ క్రింది ఆంశాలను పరిగణలోనికి తీసుకొని వాటిని క్రోడీకరించి నిర్ధేశించిన వాటిలో అత్యధిక మార్కులు పొందిన వారు ఎంపిక చేయబడుదురు.
  **వయస్సుకు =20 మార్కులు,**
  **వికలత్వానికి =20 మార్కులు,**
  **ఎంప్లామెంట్ సీనియారిటికి =10 మార్కులు,**
  **మొత్తం = 50 మార్కులకు.**

- మెరిట్ లిస్టు నందు 1వ స్థానములో వచ్చిన వారిని వికలత్వానికి సంబంధించిన అప్పిలేట్ మెడికల్ బోర్డు, విశాఖపట్టణం వారికి ఖచ్చితమైన వికలత్వపు శాతమును నిర్ధారించుటకు పంపడము జరుగుతుంది. అట్టి అభ్యర్థులకు ఎటువంటి టి.ఎ.,డి.ఎ. ఈ కార్యాలయము నుండి చెల్లించబడదు. అప్పిలేట్ మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన వికలత్వపు శాతాన్ని పరిగణలోనికి తీసుకొని వారు పొందిన మార్కులు పెరగడం గాని తగ్గడం గాని జరగవచ్చు.అప్పిలేటు ట్రిబ్యునలు/మెడికల్ బోర్డు వారు ధృవీకరించిన అంగవైకల్య శాతమునే పరిగణలోనికి తీసుకొని నియామకం చేయబడును.

- వికలత్వానికి సంబంధించిన అప్పిలేట్ మెడికల్ బోర్డు, విశాఖపట్టణం వారి నుండి వచ్చిన రిపోర్టులో వికలత్వపు శాతము తగ్గినచో (మెరిట్‌లిస్టు నందు వెయిటెజ్ మార్కులు తగ్గినచో) తదుపరి వ్యక్తిని మెరిట్ ప్రతిపాదికన అప్పిలేట్ మెడికల్ బోర్డుకు పంపడము జరుగుతుంది.

- విద్యా అర్హతల ధృవీకరణ పత్రములు కూడా సంబంధిత అధికారులకు నిజ నిర్ధారణ కొరకు పంపడం జరుగుతుంది. ఇందులో విద్యార్హతల ధృవీకరణ పత్రములు నిజనిర్ధారణ రుజువు కాని యెడల అట్టి అభ్యర్థి ధరఖాస్తును తిరస్కరించి తదుపరి వ్యక్తిని పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుంది.

- ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.యం.యస్.నెం.52 ఎల్ఇటి డిపార్ట్‌మెంట్, తేది: 19.04.2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేది నాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాధికార్యాలయము నందు నమోదు చేసుకొని ఉండవలెయును.

- విద్యార్హతలలో పొందిన మార్కుల శాతము ఏదేని ధరఖాస్తుదారునికి సమానముగా వచ్చిన యెడల వారిలో అత్యధిక శాతము వికలత్వము కలిగిన వారికి ప్రాధాన్యత కల్పించబడును.

- డి.యస్.సి. మరియు ఒ.డి.యస్.సి. పరిధిలోని ఉద్యోగాలకు అంధులు మరియు బధిరులైన వారు ఇతర జిల్లాలో ప్రత్యేక పాఠశాల నందు విద్యనభ్యసించిన వారు **ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య. 104, తేది:24-3-2000 సాదారణ పరిపాలన (యస్.పి.ఎఫ్.-ఎ) శాఖ** ప్రకారము అంధుల మరియు బధిరుల స్థానిక నివాసము నిర్ణయించబడును. అభ్యర్థి వారి తల్లి, తండ్రుల స్థానిక నివాస ధృవీకరణ పత్రము జత పరచవలెను.

➤ డి.యస్.సి.పరిధిలోనికి రాని ఉద్యోగాలకు అంధులు 5వ తరగతి/7వ తరగతి అర్హత లేకున్నా 10వతరగతి నేరుగా చదివినట్లైయితే పైన పేర్కొన ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకొన వచ్చును. **కాని 5వ తరగతి/ 7వ తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు లభ్యము కాని పక్షమున మాత్రమే వీరి ధరఖాస్తులు ఎంపికకు పరిశీలించబడును.**

➤ పైన పేర్కొన్న ఉద్యోగాలకు ఎంపిక ప్రాతిపదికనే కాకుండా ఎంపిక నాటికి ప్రభుత్వము వారిచే జారీ చేయబడు ఉత్తర్వుల మేరకు లోబడి ఉండును.

➤ రూల్ ఆఫ్ రిజర్వేషన్ జనరల్ రూల్ 22, ప్రభుత్వ ఉత్తర్వులు 2 స్త్రీ మరియు శిశు వికలాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ తేది: 19.02.2020ని అనుసరించి నిర్ధేశించడమైనది.

➤ ఒకే అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడివిడిగా ధరఖాస్తు చేయవలెయును

➤ ఈ నోటిఫికేషన్ యొక్క పూర్తి వివరాలు **www.kurnool.ap.gov.in** నందు వుంచడమైనది.

➤ సదరు నోటిఫికెషన్ పూర్తిగా చదివి మీ అర్హతలను సరిచూచికొని నియమ నిబంధనలకు లోబడి అభ్యర్థులు నిర్ణీత ధరఖాస్తు ఫారమును పూరించవలెను.

(1) అభ్యర్ధి పూర్తి పేరు. (2) తండ్రి పేరు. (3) పూర్తి చిరునామా(పిన్‌కోడ్‌తో సహా). (4) ఏ విధమైన వికలాంగులు(%తో సహా). (5) పుట్టిన తేది.(6) వయస్సు(01-07-2022 నాటికి 52 సంవత్సరములు లోపు ఉండవలయును). (7) లింగము ( స్త్రీ/ పురుష) (8) విద్యార్హతలు: (ఎ)ధరఖాస్తు చేసుకొన్న ఉద్యోగానికి సంబందించిన అర్హత మార్కులు మాత్రమే).(బి)సాంకేతిక విద్యార్హతలు.(9) కులము (10) ఎంప్లాయ్‌మెంటు కార్డు నెం.మరియు రిజిష్టర్‌డ్ తేది (11) ఎంప్లాయ్‌మెంటు కార్డు(30-06-2022) నాటికి పూర్తి అయిన సంవత్సరాలు). (12) ఫోన్ నెం/సెల్ నెం. (13) నేటివిటి :(అ) స్వంత జిల్లా. (బి) 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన వివరాలు మరియు విద్యా సంవత్సరముతో పాటు పాఠశాల పేరు, చిరునామ మరియు (14) ఇతర వివరాలు. తప్పులు లేకుండా ఆఫ్‌లైన్ నందు నిర్ణీత సదరు ధరఖాస్తును ప్రింట్ రూపేణ తీసుకొని ధరఖాస్తుకు ఇటీవల తీయించిన పాస్‌పోర్ట్ సైజ్ ఒక ఫొటోను ధరఖాస్తుకు అతికించి, ముందు భాగంలో ఇంకుతో అభ్యర్ధి సంతకం చేయాలి మరొక ఫోటో ధరఖాస్తుకు పిన్ చేయాలి.ఆదార్‌కార్డు, రేషన్ కార్డు,విధ్యార్హత ధృవీకరణ పత్రాలు, ఎంప్లాయ్‌మెంట్ కార్డు, స్థిర నివాస ధృవీకరణ (నేటివిటి), వైద్య ధృవీకరణ పత్రము(సదరం)తో పాటు బధిర అభ్యర్థులు అడియోగ్రామ్ చార్డు (రిపోర్టు), ఇతర జిల్లాలో ప్రత్యేక పాఠశాల నందు విద్యనభ్యసించిన (అంధులు మరియు బధిరులు) వారి తల్లిదండ్రుల స్థిర నివాస ధృవీకరణ పత్రం జత చేసి గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి నిర్ణీత **తేది: 10-11-2022సాయంత్రం 5.00గంటలలోపు** సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, కలెక్టర్ కాంప్లెక్స్, కర్నూలు వారికి అందేవిధంగా కవర్‌పై విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగుల) బ్యాక్‌లాగ్ పోస్టుకు ధరఖాస్తు అని వ్రాసి రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, వ్యక్తి గతంగా కాని ఈ కార్యాలయమునకు అందజేయవలెయును. గడువు ముగిసిన తదుపరి సమర్పించబడే ఎలాంటి ధరఖాస్తులు, ధృవపత్రములు స్వీకరించబడవు.

➤ ఇది వరకే ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్థులు ఈ ప్రకటననుసరించి ధరఖాస్తు చేసుకొనదలిచినచో వారిపై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల దరఖాస్తు తిరస్కరించబడును.

- అభ్యర్థి చిరునామా మార్పులో గాని లేదా తపాలా శాఖ వారి ఆలస్యమునకు గాని శాఖాపరంగా ఎటువంటి బాధ్యత వహించబడదు.

- పై తెల్పిన పోస్టులు సందర్భానుసారంగా లభ్యతను బట్టి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును లేదా ప్రకటన రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్, కర్నూలు వారికి కలవు.

- తప్పుడు సమచారం/ధృవపత్రాలు సమర్పించిన వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు చేపట్టబడునని గ్రహించేది మరియు నియామకం ఏదేని  జరిగిన యెడల అది రద్దు పరచబడును.

- పైన పేర్కొనబడిన వివరములు అన్నియు నాకు తెలిసినంత వరకు యదార్ధతమైనవి. వీటిలో ఎమైనా అసత్యమని తేలినచో మీచే గైకొనబడు ఎలాంటి చర్యకైన బాధ్యత వహించెదను అని వ్రాసి అభ్యర్థి సంతకం తప్పని సరిగా కుడివైపు క్రింది భాగము నందు చేయవలెయును.

గమనిక: **అభ్యర్థులు నేరుగా పూరించిన ధరఖాస్తు ఫారంను సహాయ సంచాలకులు, విభిన ప్రతిభావంతులు, హిజ్రాల మరియు వయో వృధ్ధుల సంక్షేమశాఖ, కర్నూలు వారి కార్యాలయా పని దినములలో సమర్పించవలెయును**

జిల్లా కలెక్టరు,
కర్నూలు